**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.08-03-2018.**

# <u>కోర్టు ఆవరణంలోకి వెళ్ళి కోర్టు వారి విధులకు ఆటంకం కలిగించిన నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017వ సంవత్సరంలో **క్రైం.నెం.274/2017 సెక్షన్ 451, 452, 353, 228 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, పి.నైనవరానికి చెందిన పామర్తి లక్ష్మయ్య (40)కు ఈ రోజు అనగా ది.08.03.2018న నాలుగవ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు వారు నిందితునకు 5 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.4000 జరిమానా విదించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సివిల్ కోర్టు ఆవరణలో గల ప్రిన్సిఫల్ జూనియర సివిల్ జర్జి కోర్టు లోపల ది.16.08.2017వ తేది మద్యహ్నం సుమారు 12.15 నిమషాల సమయంలో కోర్టు రోజువారి కార్యక్రమాలు జరుగుతున్న సమయంలో పైనిందితుడైన పామర్తి లక్ష్మయ్య కోర్టు హాలులోకి ప్రవేసించి జడ్జిగారి బెంచ్ వద్దకు వెళ్ళి అసబ్యకరంగా దుర్భాషలు ఆడుతూ విదులలో ఉన్న న్యాయమూర్తిగారికి మరియు సిబ్బంది విధులకు ఆటకం కలిగిచినంట్లు ఇచ్చిన ఫిర్యదుపై సూర్యారావు పేట ఎస్.ఐ శ్రీ వై.దుర్గారావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, పి.నైనవరానికి చెందిన పామర్తి లక్ష్మయ్య (40)పై నేరం ఒప్పుకున్నందున, ఈ కేసులో సి.యమ్.ఎస్ సహకారంతో, ముద్దాయిని విచారించి నేరం ఋజువైనందున, నాలుగవ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి యు.ఇందిరా ప్రియదర్శిని గారు ఈ రోజు అనగా ది.08.03.2018న నిందితునకు 5 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.4000 జరిమానా విదించడం జరిగింది.

---xx---